





# చూస్తే.. ఔరా అనకమానరు!



● దేశంలోనే మొట్టమొదటి సారి నగరంలో.. ●150 రకాల విదేశీ పక్షుల ప్రదర్శన




కేపీహెచ్‌బీ నెక్సస్ మాల్ పక్కన గ్రౌండ్‌లో పెట్స్ లైవ్ యానిమల్స్, బర్డ్స్, వాటర్ టన్నెల్ జూను దేశంలోనే మొట్టమొదటి సారి 150 రకాల విదేశీ పక్షుల ప్రదర్శన ఏర్పాటు చేశారు. సువిశాలమైన ప్రదేశంలో భారీ ఎత్తున ఆస్ట్రిచ్, పైథాన్, వివిధ రకాలైన పక్షులు, అడవి కోళ్లు, వివిధ దేశాల చిలుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిల్లలకు ప్రత్యేకంగా అమ్యూజ్‌మెంట్ పార్కు, జెయింట్‌వీల్, బోటింగ్‌తో పాటు చేనేత పట్టు వస్త్రాల షాపులు, వివిధ రాష్ట్రాల రుచికరమైన వంటకాల స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు రాజారెడ్డి తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ ప్రదర్శన అందుబాటులో ఉంటుందన్నారు.

– కూకట్‌పల్లి



## ఆరు గ్యారంటీలే విజయానికి పునాదులు

కూకట్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్



కూకట్‌పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బండి రమేష్



సీహెచ్.హనుమంతరావు ఆశీస్సులు తీసుకుంటున్న బండి రమేష్

**కూకట్‌పల్లి:** కూకట్‌పల్లి గ్రామంలోని రామాలయంలో మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెంకట్రావునగర్, శేషాద్రినగర్, ప్రకాష్‌నగర్, సాయిబాబానగర్‌లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావులతో కలసి ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీలతో జరిగే మేలును ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యమకారులని బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. తమ ఆరు గ్యారంటీలే తమ విజయానికి పునాదులని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటేనని ఆరోపించారు. ఆ రెండు పార్టీల చీకటి ఒప్పందం ప్రజలకు తెలిసిపోయిందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లే అవుతుందని విమర్శించారు.

**తొలగించిన కులాలను బీసీల్లో చేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..**

బాలాజీనగర్ డివిజన్‌లో మంగళవారం బీఆర్ఎస్ ప్రభుత్వం తొలగించబడిన 27 వెనుకబడిన కులాల పోరాట సమితి ప్రతినిధులు బండి రమేష్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమకు మద్దతు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో వారికే తమ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... హైదరాబాద్‌లో అన్ని కులాల, మతాల వారు జీవనం కొనసాగిస్తున్నారని అలాంటి వారిని బీసీ కులాల నుంచి తొలగించటం బాధాకరమన్నారు. అదే విధంగా మీ పోరాటానికి అంతిమంగా పరిష్కారం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తప్పుండా న్యాయం జరుగుతుందన్నారు.

**బండి రమేష్‌కు హనుమంతరావు ఆశీస్సులు...**

కూకట్‌పల్లి డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు సీహెచ్. హనుమంతరావు ఆశీస్సులను బండి రమేష్ తీసుకున్నారు. అనంతరం ఏవీబీపురంలోని మాధవరం సుదర్శన్, పీజేఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**అల్లాపూర్ డివిజన్‌లో...**

అల్లాపూర్ డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్‌లో బండి రమేష్ ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో ఎంత మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చావని ప్రశ్నించారు. దేశంలో ట్యాక్సుల పేరుతో బీజేపీ దోచుకుంటుంటే.. తెలంగాణలో ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ దోచుకుంటోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహయాదవ్, విఠల్‌రెడ్డి, వాహిద్, పల్లపు వేణు, భారతమ్మ, చోటా మోయిజ్, మున్నా, అసోద్దీన్, జీయర్ పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం



పంచశీల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా తరగతిలో పాఠాలు చెబుతున్న విద్యార్థులు

**మూసాపేట:** మూసాపేటలోని పంచశీల పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. మంచిగా బోధించిన వారికి బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ... బోధన విధానం, మెళకువలు విద్యార్థులు తెలుసుకోవాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశామన్నారు. చిన్న వయస్సు నుంచే అన్ని విషయాల్లో అవగాహన ఉండాలన్నారు.



**వాసర విద్యాలయ హైస్కూల్‌లో...**

**ఆల్విన్‌కాలనీ:** ఆల్విన్‌కాలనీ సాయినగర్‌లోని వాసర విద్యాలయ హైస్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి. అశోక్, కరస్పాండెంట్ జి. మాధవి, ప్రిన్సిపాల్ పి. రామమోహనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బాలల దినోత్సవం సందర్భంగా వివిధ వేషధారణలో అలరించిన వాసర విద్యాలయ విద్యార్థులు

## కారు గుర్తుకు ఓటు వేయండి..

● కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

**భాగ్యనగర్‌కాలనీ:** హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌యంటీ శాతవాహననగర్‌లో మంగళవారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు బీఆర్‌యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.

**వివేకానందనగర్ డివిజన్ పరిధిలో..**

**ఆల్విన్‌కాలనీ:** బీఆర్‌యస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెకపూడి గాంధీని గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి మంగళవారం వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని సుమిత్రానగర్, బాగ్‌అమీర్, శాంతినగర్ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, పార్టీ నాయకులు సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్‌రావు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**అరెకపూడి గాంధీకి హ్యాట్రిక్‌కు అందించాలి**

**భాగ్యనగర్‌కాలనీ:** ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్‌ఎంటీ శాతవాహన నగర్, జయానగర్, మాధవినగర్‌లలో మంగళవారం ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని అన్నారు. పార్టీ విజయానికి సమష్టిగా పనిచేసి అరెకపూడి గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు.

## బీఎస్‌పీకి విద్యార్థి సంఘం మద్దతు

**రాయదుర్గం:** తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీ చేస్తున్న బహుజన సమాజ్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు హెచ్‌సీయూలోని బహుజన స్టూడెంట్స్ ఫ్రంట్ (బీఎస్ఎఫ్) నాయకుడు జోగు రమేష్ తెలిపారు. బీఎస్ఎఫ్ హెచ్‌సీయూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్లకార్డులు ధరించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలోబీఎస్ఎఫ్ అధ్యక్షుడు చిలుక హరీష్, నాయకులు కత్తి అనిల్, అసుర పరుశురామ్, శంకర్, జగదీష్, మల్లేష్, ధనుష్, యాసీన్, చంద్రదీప్, పాల్గొన్నారు.

# క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి

**మోతీనగర్:** క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు పౌష్టికాహారం మితంగా తీసుకుంటే మధుమేహం, బీపీ వంటివి దరి చేరవని లయన్స్ క్లబ్ హైదరాబాద్ జిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ కన్వీనర్ లయన్ అన్నెం కోటి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా మోతీనగర్‌లో డయాబెటిస్ నివారణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ అన్నెం కోటి రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తప్పకుండా నడక, యోగా వంటివి అలవర్చుకోవాలన్నారు. అదే విధంగా క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.



ర్యాలీలో పాల్గొన్న లయన్ అన్నెం కోటిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు

కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి. రాంబాబు, జిల్లా గవర్నర్ లక్ష్మి, నగేష్, అమర్‌నాథ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌దేవ్‌రావు ఆస్పత్రిలో డయాబెటిస్ డే



రామ్‌దేవ్‌రావ్ ఆస్పత్రిలో మధుమేహంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, యువకులు

**కూకట్‌పల్లి:** కూకట్‌పల్లిలోని రామ్‌దేవ్‌రావు ఆస్పత్రిలో మంగళవారం ప్రపంచ మధుమేహ దినం, బాలల దినోత్సవం సందర్భంగా చిన్నపిల్లల్లో మధుమేహం గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీనియర్ ప్రొఫెసర్ డిపార్టుమెంట్ ఆఫ్ ఎండోక్రినాలజీ హెడ్ డాక్టర్ పి.వి. రావు పాల్గొన్నారు.

◆ ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... ప్రభుత్వ, ప్రభుత్వేతర ఏజెన్సీల వద్ద పిల్లలకు అందుబాటులో ఉన్న డయాబిటీస్ పరీక్ష, సంరక్షణ, కెరీర్ అవకాశాల గురించి తెలుసుకోవడానికి మధుమేహం ఉన్న 200 మంది పిల్లలు, వారి తల్లిదండ్రులను కలుసుకొని డయాబిటిస్ డే మీట్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మధుమేహం ఉన్న యువకులు, యుక్త వయస్కులు ఒకరినొకరు కలుసుకోవడానికి, తమలో తాము పరిచయాలు కొత్త స్నేహితులను ఏర్పరచుకోవడానికి, ఇతరుల నుంచి అవసరమైన మార్గదర్శకత్వాన్ని పొందేందుకు ఈ వార్షిక ఈవెంట్‌కు హాజరయ్యారని తెలిపారు.

◆ ఈ వార్షిక దినోత్సవం మధుమేహం ఉన్న చిన్నారులు, వారి తల్లిదండ్రులకు సొంతంగా ఇంజెక్షన్లు, పర్యవేక్షణ, సంరక్షణ నైపుణ్యాలను మెరుగుపరచడంలో సహాయ పడటానికి ఉద్దేశించబడినది అని తెలిపారు.

# సదరోత్సవం

**మోతీనగర్:** దీపావళి పండుగ సందర్భంగా యాదవ సోదరులు నిర్వహించే సదర్ ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించటం సంతోషించే విషయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం మోతీనగర్ ప్రధాన రోడ్డులో అఖిల భారత యాదవ మహా సభ, మోతీనగర్ శాఖ నిర్వాహకులు తిరుమల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... పండుగలు, పర్వదినాను తరచూ నిర్వహిస్తూ భావి తరాలకు సంస్కృతి, సంప్రదాయాలను నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ సీఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

◆ అదే విధంగా మోదీనగర్ ప్రధాన రోడ్డులో మహేష్ యాదవ్, కమలాకర్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి సదర్ ఉత్సవాలను ప్రారంభించారు.



సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు

# ఘనంగా మాజీ ప్రధాని నెహ్రూ జయంతి

**బాలానగర్:** భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ 134 జయంతి వేడుకలు జేఎన్‌టీయూ హెచ్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ రిజిస్టర్ డాక్టర్ ఎస్. తారకళ్యాణి యూనివర్సిటీలోని నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నెహ్రూ స్వతంత్ర సమరంలో పాల్గొని దేశం కోసం త్యాగం చేసిన మహా మనిషని కొనియాడారు. బ్రిటీష్ వారిని మన దేశం నుంచి పంపడంలో గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, సభాష్ చంద్రబోస్, వీర సావర్కర్, శివాజీ, భగత్‌సింగ్ వంటి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు అనేక రకాల ఉద్యమాలు చేసి దేశాన్ని బ్రిటిష్ వారి కబంద హస్తాల నుంచి విముక్తి చేశారన్నారు.

◆ ఈ సందర్భంగా నెహ్రూ పాత్ర ఎంతో ప్రాధాన్యత ఉన్నదన్నారు. శాంతికి నెహ్రూ పెట్టింది పేరన్నారు. పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతున్నా గాంధీ, నెహ్రూలు ఎక్కడా దేశంలో అల్లర్లు జరగకుండా శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన ఘనత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ డా. గోవర్ధన్, కాలేజీ ప్రిన్సిపల్ డా. కె. విజయకుమార్‌రెడ్డి, అన్ని విభాగాల డైరెక్టర్‌లు, వైస్ ప్రిన్సిపల్, డిపార్టుమెంట్ హెచ్‌ఓడీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే..

మాధవరం కాంతారావు



అల్లాపూర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మాధవరం కాంతారావు

**కూకట్‌పల్లి:** తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు పేర్కొన్నారు. మంగళవారం కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ గెలుపు కోసం ఆయన అల్లాపూర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆగడాలు, నియంతృత్వ విధానాలకు కూకట్‌పల్లి ప్రజలు విసిగిపోయారని... మార్పును కోరుకుంటున్నారని అన్నారు. విద్యావంతుడైన ముమ్మారెడ్డి ప్రేమకుమార్‌ను ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. కూకట్‌పల్లి ప్రజలు ఆశీర్వదించి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.



మూసాపేట గూడ్స్‌షెడ్ రోడ్డులో ప్రచారం చేస్తున్న ప్రేమకుమార్

**అందుబాటులో ఉంటా... సమస్యలకు పరిష్కారం చూపుతా..**

**కూకట్‌పల్లి:** మూసాపేట డివిజన్‌లోని గూడ్స్‌షెడ్ రోడ్డు, రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద, హనుమాన్ మందిరం వద్ద మంగళవారం బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించి పాదయాత్ర, ర్యాలీ నిర్వహించారు. బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని గాజుగ్లాసు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ మహేందర్, శ్రీకర్‌రావు, మనోహర్, ఎ. సూర్యరావు, గంగాధర్‌గౌడ్, యంజాల పద్మయ్య, శైలేష్, కిషోర్, నాగేంద్ర, శంకర్, మండలి దయాకర్, రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ కేపీహెచ్‌బీ డివిజన్‌వసంత్‌నగర్‌లో ప్రేమకుమార్‌కు ఓటువేసి గెలిపించాలని ఆయన సతీమణి విజయలక్ష్మి, కుమార్తె తేజశ్రీ ఇంటింటికీ వెళ్లి అభ్యర్థించారు. ప్రచారంలో జనసేన వీర మహిళలు పాల్గొన్నారు.

# సుస్థిరపాలన కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మద్దతుగా ప్రచారం ● గల్లీ గల్లీకి వెళ్లి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు

**కూకట్‌పల్లి:** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపే ధ్యేయంగా నియోజకవర్గ బీఆర్ఎస్ కార్పొరేటర్లు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుస్థిరమైన పాలన కావాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ తీసుకురావాలని ఓటర్లను కోరారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు.

**కేపీహెచ్‌బీ డివిజన్‌లో...**

కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు 6వ ఫేజులో ఇంటింటికీ వెళ్లి మాధవరం కృష్ణారావును గెలిపించాలని అభ్యర్థించారు. కేపీహెచ్‌బీ డివిజన్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ధనలక్ష్మి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు, సాయిబాబా, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

**కూకట్‌పల్లి గ్రామంలో...**

కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ మంగళవారం కూకట్‌పల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. వాసుదేవరావు, సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు పాల్గొన్నారు.

**ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో...**

**ఓల్డ్‌బోయిన్‌పల్లి:** ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మూడోసారి విజయం సాధించాలని మంగళవారం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆనంద్ కాలనీ, తిరుమల కాలనీ, కళింగ ఎన్‌క్లేవ్, ఆర్ఆర్‌నగర్ రోడ్, బలవంతన్న వీధి, హెచ్ఏఎల్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి జరిగిన అభివృద్ధి వివరించారు.



కేపీహెచ్‌బీ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



కూకట్‌పల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ జూపల్లి



ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు...



**కూకట్‌పల్లి:** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో మేడ్చల్ జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ అన్వర్, సెక్రటరీ దేవేందర్, అర్బత్, నియామత్ ఫరీద్‌లతో పాటు మొత్తం 100 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కృష్ణారావు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

**బీఆర్ఎస్‌లో చేరిన కబీర్‌నగర్ యువకులు**

**కూకట్‌పల్లి:** మూసాపేట కబీర్‌నగర్‌కు చెందిన 50 మంది యువకులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధికి ఆకర్షించి బీఆర్ఎస్‌లో చేరామన్నారు. అదే విధంగా మూసాపేటలోని మార్వాడీ సంఘం తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేశారు.

**బీఆర్ఎస్ గూటికి బీజేపీ నాయకుడు గోపినాథ్**

**మూసాపేట:** మూసాపేట డివిజన్ బీజేపీ నాయకుడు కలమడ గోపినాథ్‌తో పాటు 30 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. మంగళవారం మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐలయ్య యాదవ్, గరిగె తుకారాం, రాజు, చున్నూ పాషా, రాము, వెంకటేష్‌గౌడ్, సత్తెయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

**భాగ్యనగర్‌కాలనీ:** హైదర్‌నగర్ డివిజన్ తులసినగర్‌లో మాజీ కార్పొరేటర్ జానకి రామరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి పాదయాత్రలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి. జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణం అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కుటుంబ పాలన పోయి అవినీతి లేని తెలంగాణ రాష్ట్రాన్ని చేయాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం**

**హాఫీజ్‌పేట్ :** చందానగర్ డివిజన్ పరిధిలోని రాజేందర్‌రెడ్డినగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ కుమార్తె హారికగౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. చందానగర్ డివిజన్ ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు.